నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


కర్నూలు | నంద్యాల
శనివారం | 22 మార్చి 2025 పేజీలు 8

### ఈ నెలాఖరులోగా
# గోకులం పనులు పూర్తి చేస్తాం

- ఉప ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- సీసీ రోడ్ల నిర్మాణంలో ముందున్నారంటూ అభినందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఈ నెలాఖరులోగా కర్నూలు జిల్లాలో గోకులం నిర్మాణాలన్నీ పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చెప్పారు. శుక్రవారం అమరావతి నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మిగతా 2లో


పన్ను రశీదు రద్దు చేసిన గ్రామ పంచాయతీ తీర్మాన నివేదిక

### కబ్జా కోరల్లోకి
# వరదబాధితుల స్థలాలు..!!

- నాగులదిన్నె పునరావాస కాలనీలో దోపిడీదారులదే రాజ్యం
- దౌర్జన్యం చేసి పన్నులు కట్టేసి పంచాయతీ రసీదులు రద్దు
- కోర్టు కేసుల్లో ఉన్న అక్రమ నిర్మాణానికి విద్యుత్ కనెక్షన్
- వైకాపా నాయకుడినంటూ బరి తెగింపు
- పునరావాస కాలనీ ప్రక్షాళనకు రెవెన్యూ అధికారులు సంసిద్ధం

**నందవరం, ( ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ (ప్రతినిధి) :** 2009 వరదలతో తుంగభద్రమ్మ నిలువునీడ లేకుండా చేస్తే.. నాటి పాలకులు, అధికారులు తప్పిదాల వల్ల 16 ఏళ్లుగా వరద బాదితుల సమస్యలు సమస్యగానే మిగిలు ఉన్నాయి.. నందవరం మండలం నాగులదిన్నె గ్రామంలో వరద బాధితుల కోసం పుణరావాప నిర్మాణాలకోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల కోరల్లో చిక్కుకుంటున్నాయి.. ఆ గ్రామంలో దోపిడి దారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కులాల వారిగా అక్కడ నాడు స్థలాలు కేటాయించినా నాటి వైకాపా పాలనలో ఆర్య వైశ్యులకు సంబందించిన స్థలాల్లో బిసి వర్గానికి చేందిన

మిగతా 2లో


కబ్జాదారుల కోరల్లో ఉన్న పురవాస స్థలం

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని, ఇసుకను ఎక్కడి నుండైనా ఉచితంగా తరలించుకోవచ్చని కూటమి నాయకులు మైకులు బద్దలయ్యేలా ప్రచారం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలలకే ఉచిత ఇసుక విధానం అంతా కేవలం నాయకుల మాటలకే పరిమితమయ్యి, వారు చెప్పిన మాటలన్నీ అంతామాయే అన్న చందంగా ఉందని ప్రజలు మండిపడుతున్నారు.


డంప్‌లో ట్రాక్టర్‌తో ఇసుక నిల్వ

### ఉచిత ఇసుక
# అంతా మాయ..

**డోన్, మేజర్‌న్యూస్ః**

- కూటమి నేతల మాటలకే పరిమితమైన ఉచిత ఇసుక పాలసీ
- యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- ట్రాక్టర్ ఇసుక రూ.3వేల నుండి రూ.6వేలు
- రోజుకు 20 నుండి 30 ట్రాక్టర్లతో డోన్ పట్టణానికి తరలివస్తున్న ఇసుక
- గత్యంతరం లేక ఇసుకను కొనుగోలు చేస్తున్న గృహ నిర్మాణదారులు
- నిద్రాయణంలో రెవెన్యూ యంత్రాంగం

2లో


ట్రాక్టర్‌లో డంప్‌కు తరలివస్తున్న ఇసుక

### సంజన్న హత్య కేసులో
# ఐదు మంది ముద్దాయిలు అరెస్టు

- రెండు కుటుంబాల మధ్య గొడవలే ఈ హత్యకు కారణం
- హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, కార్లు స్వాధీనం
- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** టిడిపి నాయకుడు సంజన్న హత్య కేసులో ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఆయుధాలు,కార్లు,మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న వ్యాస్ ఆడిటోరియంలో శుక్రవారం ఎస్పీ విక్రాంత్ పాటిల్ హత్య కేసులో నింధులను మీడియా ముందు హాజరు పరిచి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజన్న హత్యకు ఆదిపత్య పోరుతో పాటు రెండు కుటుంబాల మధ్య గొడవలే ప్రధాన కారణమని అన్నారు. కర్నూలు పట్టణంలో ఈ నెల 14వ తేదీన జరిగిన కాశపోగు సంజన్న (60)హత్య కేసులో అతని కుమారుడు జయరాం ఇచ్చిన

మిగతా 2లో



నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్


సతీమణి షహనాజ్‌తో మంత్రి ఫరూక్ కలిసి ఉన్న దృశ్యం (ఫైల్)

### మంత్రి ఫరూక్ సతీమణి మృతి
# బాధాకరం

- మంత్రి కుటుంబానికి పలువురి సానుభూతి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సతీమణి షహనాజ్(69) శుక్రవారం మృతి చెందడంతో పలువురు ఫరూక్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ ఆమె మృతికి సంతాపం తెలియజేశారు. గత కొంత కాలంగా షెహ నాజ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని తన నివాసంలో శుక్రవారం మృతి చెందారు. నంద్యాలకు చెందిన మంత్రి ఫరూక్ రాష్ట్రం విడిపోకముందు నుంచి హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లో నివాసం ఉండేవారు. మంత్రి ఫరూక్, షెహనాజ్ దంపతులకు 5మంది కుమారులు, ఒక కూతురు ఉన్నారు. పలువరు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి మంత్రి ఫరూక్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి

మిగతా 6లో

# ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం భరోసా కల్పించారు

- రూ.6,200 కోట్ల బకాయిలు చెల్లించేందుకు బకాయిలు విడుదలకు సిఎం అంగీకారం
- ఉగాదిలోపు పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలి
- ఏపి జేఏసి అమరావతి అధ్యక్షుడు బొప్ప రాజు వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

సూర్య

శనివారం | 22 మార్చి 2025

# ఉచిత ఇసుక అంతా మాయ..

(మొదటి పేజి తరువాయి)



డంప్‌లో అక్రమంగా నిల్వ ఉన్న ఇసుక

**అక్రమంగా ఇసుక అమ్మకాలు :** ఉచిత ఇసుక విధానం ఎక్కడా అమలు కావడంలేదని గృహ నిర్మాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉచిత విధానాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమార్జనే ధ్యేయంగా ఇసుకను అడ్డగోలుగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. డోన్ నియోజకవర్గానికి పక్క మండలం అయిన క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలలోని చిట్యాల, కోయిలకొండ, కంభాలపాడు, రామకృష్ణాపురం, పుట్లూరు, చెరుకులపాడు తదితర గ్రామాల సమీపంలో ఉన్న వంకలు, వాగుల నుండి ఇసుకను అక్రమార్జనే ధ్యేయంగా ఇసుకను తరలించి ట్రాక్టర్ ఇసుకను రూ.3వేల నుండి రూ.6వేల వరకు యద్దేచ్ఛగా అక్రమంగా అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారు. ప్రతిరోజు డోన్ పట్టణానికి 20 నుండి 30 ట్రాక్టర్ల వరకు అక్రమంగా ఇసుక తరలి రావడం, ఆ ఇసుకను అక్రమార్కులు దర్జాగా సొమ్ము చేసుకోవడం ఆనవాయితీగా మారింది. పట్టణ సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారి దగ్గర ఉన్న కాలనీలలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి నగర్, గుమ్మకొండ ధాబా (రాజధాని ధాబా) వెనకాల ఇసుక డంప్‌లను కొందరు అక్రమార్కులు ఏర్పాటు చేసుకొని దర్జాగా ఇసుకను అధిక ధరలకు విక్రయించుకుంటున్నారు.

**నిద్రాయణంలో రెవెన్యూ యంత్రాంగం :** అక్రమ ఇసుకను నియంత్రించాల్సిన రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా నిద్రాయణంలో ఉందని, అక్రమంగా ఇసుకను అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడంలో కూడా అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేయడంలో వారికి సైతం ఏమైనా అమ్యామ్యాలు అందుతున్నాయనే సందేహాలను ప్రజలు, గృహనిర్మాణదారులు బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. బహిరంగంగానే ఇసుకను డంప్‌లుగా ఏర్పాటు చేసుకొని దర్జాగా ఇసుకను అమ్ముకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి నగర్‌లో పెద్దఎత్తున ఇసుక డంప్ పట్టుబడి, రెవెన్యూ అధికారులు ఇసుకను సీజ్ చేసినా నేడు అదే ప్రాంతం నుండి ఇసుక అక్రమ రవాణా యధావిధిగా కొనసాగుతుందంటే ఏ స్థాయిలో అక్రమ ఇసుక తరలివస్తుందో అర్థమౌతుంది. దీంతో నూతనంగా గృహాలు నిర్మించుకోవాలనుకునే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక విధానం అమలు కొందరి అక్రమార్కులకు కాసులవర్షం కురిపిస్తుందనే చెప్పొచ్చు.

ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కబ్జా కోరల్లోకి .. వరదబాధితుల స్థలాలు ..!!

(మొదటి పేజి తరువాయి)

వైకాపా కార్యకర్త కబ్జాచేసి దౌర్జన్యంగా ఆక్రమణ చేపట్టారని రెవిన్యూ అధికారులు రుజువు చేసినా అది పట్టించుకోకుండా తాను చేసింది అన్యాయమే అయినా తనకు న్యాయం చెయ్యాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించడం హస్యాస్పద ంగా ఉంది. కోర్టు కేసుల్లో పెట్టిన బిసి వర్గానికి చేందిన ఇద్దరు ఏకంగా గ్రామ పంచాయితీ కార్యదర్శిగా గతంలో ఉన్న వారు బదిలీ కావడం కొత్తవారు వచ్చేవరకు ఎదురు చూస్తూ గోతికాటి నక్కలా ఇంటి పన్ను కట్టించారు. అక్కడితో ఆగక విద్యుత్ మీటర్‌కు అనుమతులు పొందారు.. ఇంతలో అసలు విషయం తెలుసుకున్న గ్రామపంచాయితీ పాలక వర్గం పన్ను రసీదు రద్దుకోరుతూ తీర్మాణం చేసింది. అయినా నేటికీ విద్యుత్ అధికారులు కబ్జాఅయిన వారికే సహకారం అందిస్తూ వస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.. నిజమైన బాధితులు ఎంత మొరపెట్టుకున్నా విద్యుత్ శాఖ అధికారులు సమస్యకు పరిష్కారం చూపడం లేదు.. ఇలా పుణరావాస కాలనీలో కబ్జానేతలు చాలా మందే ఉన్నారు. వాటిని ప్రక్షాళన చేయ్యాలని ప్రభుత్వ నేతలు, అదికారులు ఎంత ప్రయత్నించినా సమస్య కొలిక్కి తీసుకురాలేకపోతున్నారు. ఇటీవలనే రెండు మూడు రోజుల నుండి నాగులదిన్నె పుణరావాస కాలనీ ప్రక్షాళన చెయ్యాలనే సంసిద్ధం అయినట్లు తాశీల్ధారు మాటల్లోనే కాదు చేతల్లోకూడా తేలిపోతే ఇలాంటి కబ్జాదారుల కొరల్లో ఉన్న పుణరావాసాలు నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేసినవారు అవుతారు. ఆర్యవైశ్యుల కు సంబందించిన 401, 402 పట్టాల్లో 1123, 1490 పట్టాలను పొందిన వారు ఆక్రమించుకున్నారు. ఇందుకు సంబందించి నిజమైన లబ్ధిదారులకు రెవిన్యూ అధికారులు ఆర్యవైశ్యులకు జినియన్ సర్టిఫికెట్ అందించినట్లు సమాచారం.. ఇంత జరుగుతున్నా ఇక విద్యుత్ అధికారులు తము చేసిన తప్పిదం తెలుసుకుని వారు అందించిన విద్యుత్ కనెక్షన్ తొలగిస్తారా లేదా అన్నది తేలాలి.

**నాటి నకలు పట్టాలు .. దోచుకునేందుకు ఆజ్యం :** నాడు 1954 పట్టాలు అందించేందుకు 85 ఎకరాలు పొలాన్ని నాటి ఉమ్మడి రాష్ట్రంలో కొనిజేటి రోషయ్య పాలనలో సేకరించారు. గృహనిర్మాణశాఖ అధికారులు దాదాపుగా 548 ఇంటి నిర్మాణాలు చేపట్టారు. ఇందుకు గాను రెవిన్యూ అధికారులు కులాల వారిగా జాభితాలు రూపొందిచి 1954 పట్టాలకు గాను 1668 మందికి నకలు పట్టాలు అందించారు. ఇంకాను దాదాపు 399 మందికి నకలు పట్టాలుకూడా అందించలేదు.. ఇక నకలు పట్టాలు కదా అనుకుని అందులో పేర్లు మార్చేసి రూ. 5 వేల నుండి 10 వేల రూపాయల వరకు అమ్ముకున్న వారు ఉన్నారు. కాదూ కూడదు అంటే న్యాయస్థానాల్లో నిజమైన లబ్దిదారులపైనే కేసులు వేయించడం పరపాటిగా మారింది.. ఇదంతా ఇటు రెవిన్యూ అధికారులకు పెను సవాలుగా మారినా గృహనిర్మాణశాఖలో నాటి నుండి తిష్ట వేసుకుని కూర్చున్న అధికారి తలచుకుంటే సమస్య ఏమీ పెద్దది కాదనే చెప్పవచ్చు .. ఆ అధికారి తనకేందుకు అనుకుంటున్నారో .. లేక పుణరావాస కాలనీ సమస్యల్లో ఇలా ఉండాలి అనుకుంటున్నారో ఆయనకే తెలియాలి..

**కోర్టు కేసుల్లో పుణరావాస స్థలాలు.. :** 2009 తుంగభద్ర నది వరదల్లో నివాసం కోల్పోయినా వారికి పాలకులు ఇంటి స్థలాలు అందించి పెడితే అదును చూసి నకలు పట్టాలు అమ్ముకున్న వారి బారిన పడిన వారు పదుల సంఖ్యలో కోర్టు కేసుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రెవిన్యూ అధికారులు చేపట్టిన రిసర్వేలో అవి బహిర్గతం అవుతాయా లేక సమస్య సమస్యగానే మిగిలిపోతాయి అన్న అనుమానాలు లేకపోలేదు.

# సమిష్టిగా క్షయవ్యాధిని నివారిద్దాం: జిల్లా కలెక్టర్ రాజకుమారి

**క్షయవ్యాధి నివారణ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** సమష్టిగా క్షయవ్యాధిని నివారిద్దామని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు . శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదగాజాతీయ క్షయ నివారణా కార్యక్రమములో భాగంగా ఈ 24 న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవముజరుపుకుంటున్న సందర్భంగా క్షయవ్యాధి నివారణ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమలో జిల్లా వైద్యాధికారిడా. వెంకటరమణ, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టిబిఅధికారి డాక్టర్ శారదా బాయి , జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్‌మల్లేశ్వరి , డిసిహెచ్ ఎస్ డాక్టర్ జఫరుల్లా మరియువివిధ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకరమైన వ్యాధుల్లో క్షయ ఒకటని,రెండు వారాలకు మించి దగ్గు, ఆయాసం, రాత్రి వేళల్లో జ్వరం, బరువు తగ్గుట, ఆకలి మందగించడం, కఫంలో రక్తం పడుట, ఛాతీనొప్పి, రాత్రి నిద్రలో చెమటపట్టడం మొదలైనవి ఈ వ్యాధి లక్షణాలని తెలిపారు. ఆరు మాసాల పాటు ఇంటి వద్దనే ఉండి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చున్నారు. ప్రతీ క్షయ రోగికి ఉచిత మందులతో పాటు, పౌష్టికాహారం కోసం నెలకు ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి అందరూ సహకరించాలని కోరారు.




# ఈ నెలాఖరులోగా గోకులం పనులు పూర్తి చేస్తాం

(మొదటి పేజి తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయనకు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. సీసీ రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా అగ్రస్థానంలో ఉండడాన్ని పవన్ కళ్యాణ్ అభినందించారు. కర్నూలు జిల్లాలో 1200 లక్ష్యానికి గాను 664 గోకులాలు నిర్మించామని కలెక్టర్ వివరించారు. నాణ్యతతో పనులు చేయాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. ఇక, కర్నూలు జిల్లాలో 119.70 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మించాల్సి ఉండగా, 116.72 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. 70 సంవత్సరాల తర్వాత కూడా రోడ్డు సౌకర్యం లేని గ్రామాలో జిల్లాలో 21 ఉన్నాయని, అందులో 17 కోట్ల రూపాయలతో 11 గ్రామాల్లో రోడ్ల పనులు మొదలు పెట్టామని, పెండింగ్‌లో ఉనమ్ను 10 గ్రామాల్లో కూడా రోడ్ల పనులు ఏప్రిల్ నాటికి మొదలుపెట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ డైరెక్టర్ షణ్ముఖకుమార్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డ్వామా పిడి వెంకటరమణయ్య, పంచాయతీరాజ్ ఎస్ఇ రామచంద్రారె డ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంజన్న హత్య కేసులో ఐదుమంది ముద్దాయిలు అరెస్టు

(మొదటి పేజి తరువాయి)

ఫిర్యాదు మేరకు సాంకేతికతను ఉపయోగించి ఐదుమంది నింధితులను ప్రాథమికంగా అరెస్టు చేశామని మిగతా ఆధారాలు సేకరించి ఎవరైనా ఉంటే వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు. అదేవిధంగా రౌడీషీటర్లపై నిఘా పెంచామన్నారు. హత్య జరిగిన విధానాన్ని ఆయన మీడియాకు వెల్లడించారు. షరీన్ నగర్‌లో ఈ నెల 14న రాత్రి 9గంటల ప్రాంతంలో అల్లిపీర వీరస్వామి భజన మందిరంలో భజన ముగించుకుని బయటకు వస్తున్న సంజన్నను అదే ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ వడ్డే ఆంజనేయులు అతని కుమారులు మరికొంతమంది కలిసి కత్తులు, పిడిబాకులు, కొడవళ్లతో దాడి చేసి చంపారని తెలిపారు. ఇది కేవలం ఆధిపత్య పోరు అని ఆయన పేర్కొన్నారు. హత్య జరిగిన వెంటనే త్రీ టౌన్,ఫోర్త్ టౌన్ పోలీసులు దర్యాప్తులో సాంకేతికతను ఉపయోగించి ముద్దాయిల కదలికలు,వారు వాడిన వాహనాలను సిసి ఫుటేజ్ ద్వారా నిర్ధారించుకుని శుక్రవారం ఉదయం 7గంటల సమయంలో కాదాంబరి టౌన్ షిప్ వద్ద ఖాళీ ప్రదేశంలో అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టు అయిన వారిలో వడ్డే ఆంజనేయులు, అతని కుమారులు వడ్డే శివకుమార్, వడ్డే తులసి, వడ్డే రేవంత్ వారి అనుచరుడు మాల అశోక్‌లను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి హత్యకు వాడిన వేట కొడవళ్లు, పిడిబాకులు, రక్తపు మరకల బట్టలు, సెల్‌ఫోన్లు, కర్రలు, కార్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని కోర్టులో హాజరు పరిచి కేసు వేగవంతం చేసి కఠినంగా శిక్ష పడేలా చేయాలని 4వ పట్టణ పోలీసులకు సూచించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన మహిళా డిఎస్పీ శ్రీనివాసాచారి, కర్నూలు డిఎస్పీ జె బాబూ ప్రసాద్, ఫోర్త్,త్రీ టౌన్ సిఐలు మధుసుధన్‌గౌడ్, శేషయ్య,రూరల్ సిఐ చంద్రబాబునాయుడు,కోడుమూరు సిఐ తబ్రీజ్, సైబర్ సెల్ సిఐ వేణుగోపాల్‌తో పాటు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం భరోసా కల్పించారు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న రూ.6,200కోట్లను చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో భరోసా కల్పించారని ఏపి జేఏసి అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్‌లో ఉన్న పొదుపు భవన్ నందు ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషించి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవడం శుభ పరిణామమన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు పెట్టిన బకాయిలను కూటమి ప్రభుత్వం విడుదల చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఉద్యోగులకు భరోసా కల్పిస్తున్న సిఎం చంద్రబాబునాయుడుతో పాటు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఉద్యోగ సంఘాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 3బకాయిలను ఉగాది పండుగలోపు విడుదల చేయాలని కోరారు. పిఆర్‌సి కమీషన్‌ను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి జేఏసి అమరావతి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# షాదీఖానా నిర్మాణ పనులను పర్యవేక్షించిన మంత్రి బి.సి



షాదీఖాన పనులను పరిశీలిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని పాతబస్టాండు సమీపంలో మైనార్టీ సోదరుల కోసం నిర్మించతలపెట్టిన షాదీఖాన భవనం పనులను శుక్రవారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల మరియు మౌళివసతుల పెట్టుబడుల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని వారు సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన షాదీఖానా భవన నిర్మాణ పనుల కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కోటి రూపాయలు విడుదల చేసి నిర్మిస్తున్నామని తెలిపారు.

# దిగువ కాలువలో గుర్తు తెలియని మహిళ శవం లభ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్:**

తుంగభద్ర దిగువ కాలువలో 30,35 ఏళ్ళ వయస్సులో గల గుర్తు తెలియని మహిళ శవం లభ్యమైనట్లు హెడ్‌కాన్సిటేబుల్ లక్ష్మి రామ్‌నాయక్ శుక్రవారం తెలిపారు.కాలువలో కొట్టుకొచ్చిన శవంపై ఎర్రటి రవిక,ఆకుపచ్చ రంగులంగ,రెండు కాళ్ళకు వెండి కడియాలు,వెండి పట్టీలు,రెండు చెవులకు బంగారపు చిన్నరాళ్ళ కమ్మలు,చేతులకు ఎర్ర మట్టి గాజులు ఉన్నాయన్నారు.శవం కుడి చేయిపై రాజమ్మ అనే కన్నడ అక్షరాలతో రాసి ఉందన్నారు.ఈ మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.శవం గురించి ఎవరికైన తెలిస్తే హొళగుంద ఎస్ఐ 9121101161 ఫోన్ నెంబర్‌కు,ఆలురు సిఐ 9121101157 ఫోన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వలన్నారు.

# భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించండి

**– నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు**



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరం లోని 3వ వార్డు బండిమెట్టలో సచివాలయం,కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన బండిమెట్ట ప్రాంతంలో ప్రజలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. చిన్నపాటి సమస్యలతో పాటు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, నిరుపయోగ స్థలాల్లో ప్రజలకు ఉపయోగపడే భవనాలను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి,డీఈఈ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి దామోదర్, ట్రైనీ ఏఈ స్వాతి,శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోటాపోటీగా పంచాయతీ వేలాలు

**– భారీగా పెరిగిన పంచాయితీ ఆదాయం**



**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగి మేజర్ పంచాయితీ వేలాలను పోలీసు బందోబస్తు మధ్య శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ పంచాయితీ వేలాలను సర్పంచ్ అయ్యమ్మ అధ్యక్షతన డిఎల్‌పిఓ నూర్జహాన్ ఆధ్వర్యంలో పంచాయితీ వేలాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారపుసంత మార్కెట్‌కు రణ తిక్కన్న 4.55లక్షల రూపాయలకు, బండిమెట్ట పోతుల మధు 27.20లక్షల రూపాయలు, చిన్నకమేళా ఖలందర్ 33వేలు, పెద్దకమేళా మాణిక్యరాజు 35వేల రూపాయలకు పంచాయితీ వేలాలను దక్కించుకోవడం జరిగింది. అయితే గతంలో వారపుసంత 1.30లక్షలు, బండిమెట్ట 6.90 లక్షలు, చిన్నకమేళా 31వేలు, పెద్దకమేళా 20వేల రూపాయలకు వేలంపాటలు జరిగాయి. అయితే ఈసంవత్సరం పోటీదారుల మధ్య పోటాపోటీగా ఉండడంతో బండిమెట్ట ఎప్పుడూ పలకని వేలం ఈసంవత్సరం 27లక్షల 20వేల రూపాయలకు పలకడంతో మండలంలో చర్చాంశనీయమైంది. అలాగే వారపుసంత కూడా 4లక్షల 55వేలు పలకడంతో పంచాయితీకి దాదాపుగా 23లక్షలకుపైగా ఆదాయం రావడం జరిగింది. ఎన్నడూలేని విధంగా ఈ సంవత్సరం తిక్కారెడ్డివర్గం, రాఘవేంద్రరెడ్డివర్గం, బాలనాగరెడ్డివర్గంతో పాటు లోకల్ నాయకులు కూడా ఈ పోటీల్లో పాల్గొనడంతో దాదాపుగా 50మందికిపైగా వేలంపాటలో పాల్గొన్నారు. ఎలాగైనా మా వర్గమే వేలంపాటలు దక్కించుకోవాలని ధీమాతో ఉండడంతో వేలంపాటలు ఆసక్తిగా, పోటాపోటీగా సాగాయి. ఏదేమైనప్పటికీ పంచాయితీకి ఆదాయం పెరగడంతో గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వేలాల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ మంజునాథ్, యస్ఐ హనుంతరెడ్డి ఆధ్వర్యంలో పోలీసుబందోబస్తు నిర్వహించారు.

## వడ్ల పంట ఉత్పత్తులు ప్రారంభం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు మార్కెట్‌యార్డు నందు వడ్ల పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలను కడప సంయుక్త సంచాలకులు రామాంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపు కావడంతో ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రతిరోజు వడ్ల పంట ఉత్పత్తుల యొక్క క్రయవిక్రయాలు జరుగుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



**వడ్ల ఉత్పత్తుల క్రయవిక్రయాలు ప్రారంభిస్తున్న అధికారులు**

మార్కెట్‌యార్డు కార్యదర్శి జయలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేసిన ఎస్సై



**విద్యార్థులకు మజ్జిగను అందిస్తున్న ఎస్సై అశోక్**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ సహకారంతో మజ్జిగను పంపిణీ చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎస్సై జి.అశోక్ మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎస్సై అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశావర్కర్లను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలి : సిఐటియు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించి, వారికి నెలకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని సిఐటియు మండల డిప్యూటి కార్యదర్శి పద్మశాలి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జలదుర్గం పిహెచ్‌సి మెడికల్ అధికారికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఎన్‌హెచ్‌ఎం స్కీం ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు కావస్తున్నా కనీస వేతనాలు చెల్లించ దంలేదని, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో చాలా మంది ఆశా వర్కర్లు అర్థాంతరంగా చనిపోయారన్నారు. ప్రభుత్వం ఆశావర్కంకు గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని, గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్‌వర్కర్లనీ ఆశాలుగా మార్పు చేయాలని, దేశమంతా ఒకే రకమైన పని పరిస్థితులు ఉండాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కావున పై డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మధు, ఆశవర్కర్లు కృష్ణవేణి, పుల్లమ్మ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే..

# ఎస్సీ వర్గీకరణకు అనుకూల ఫలితాలు



**మాట్లాడుతున్న గుండాల ఈశ్వరయ్యమాదిగ**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ పోరాట ఫలితమే ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ఆమోదించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్యమాదిగ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్తబస్టాండ్‌లోని ఎమ్మార్పిఎస్ కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు రెడ్డిపోగు భాస్కర్‌మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్యమాదిగ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30ఏళ్ళకలను సాకారం చేసి వర్గీకరణను సాధించుకున్న శుభసందర్భంగా మందకృష్ణమాదిగ పోరాట ఫలితంతో నేడు అట్టడుగు వర్గాలకు ఫలాలు అందినప్పుడు మాత్రమే సమన్యాయం చేపిట్లుగా వారు చెబుతూ ప్రతి ఒక్కరికి కూడా అన్ని రకాల ఫలాలు అందేలాగా అన్ని రంగాల్లో ముందుకు నడిపించే విధంగా ఈ వర్గీకరణ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఏపి రాష్ట్ర బీజేపి నాయకులకు, ఎమ్మార్పిఎస్ నాయకులకు ధన్యవా దాలు తెలిపారు. వర్గీకరణకు కృషి చేసిన ప్రతి ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి జిల్లా నాయకులు మాషపోగు బజారన్నమాదిగ, నా యకంటి గిడ్డయ్య మాదిగ, ఐజయ్యమాదిగ, రెడ్డిపోగు ప్రకాష్‌మాదిగ, జగ్గుల బజారుమాదిగ, పసుల దేవదానం మాదిగ, నాయకంటి సూర్య చంద్రమాదిగ, పసల బజారు, నా యకంటి ఏసు, సప్లయర్ నాగరాజు, బ్రహ్మం, వెంకటే శ్వర్లు, విల్సన్,కరుణాకర్‌ప్రభుదాస్,గిడ్డయ్యలు పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని హుస్సేనాపురం గ్రామం నందు నిప్పు అంటుకుని గడ్డివాము దగ్ధమైంది. బాధితుడు కాల్వ శ్రీను తెలిపిన వివరాల మేరకు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పంటించడంతో గడ్డివాము పూర్తిగా దగ్ధమైందని వాపోయాడు. ఎగసి పడుతున్న మంటలను యువకులు, గ్రామస్తులు బిందెలతో నీరు పోసి అదులోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. అయితే అంతలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పశువుల కోసం రూ.1లక్ష ఖర్చు పెట్టి గడ్డివాము(పశుగ్రాసం) తెచ్చుకున్నానని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తన గడ్డివాముకు నిప్పంటించడంతో పూర్తి దగ్ధమైందని బాధితులు విలపించాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

# ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై మత దూషణ

## డ్రైనేజీ పనులు చేపడుతున్న సంఘటన

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరులో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ ఏర్పాటులో అడుగడుగునా అవాంతరాలు ఏర్పడి ఘర్షణలకు దారి తీసేలా పరిస్థితి ఏర్పడింది. వారం రోజుల క్రితమే డ్రైనేజీల నిర్మించేందుకు పనులు వేగంగా చెప్పట్టారు. ఈ నేపద్యంలోనే గురువారం డ్రైనేజీ నిర్మాణ విషయంలో రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు రామభద్రారెడ్డి సచివాలయ సహాయక ఇంజనీరు జక్రియల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. డ్రైనేజీ నిర్మాణం విషయంలో రామభద్రారెడ్డి తనను దూషించడం కులం పేరుతో దూషించడమే కాకుండా ,తన తల్లిని ముస్లిం సమాజాన్ని కించపరిచేటట్లుగా చెప్పుకొచ్చాడు. నువ్వు బండి ఆత్మకూరులో ఎలా ఉద్యోగం చేస్తావో చూస్తానని ,నీ అంతూ చూస్తాను అని తనను రామభద్ర రెడ్డి బెదరించడాని ఇంజనీరింగ్ అసిస్టెంట్ శుక్రవారం తెలిపారు.సదరు విషయం పై స్టానికి బండి ఆత్మకూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వచ్చి ఎస్సై లేని కారణంగా వెనుతిరిగి వెళ్లిపోయినట్లు ఇంజనీర్ అసిస్టెంట్ తెలిపారు.

ఈ విషయంపై రామభద్ర రెడ్డి వర్గీయులు కలవోట్లకు



**డ్రైనేజీ పనులు చేపడుతున్న దృశ్యం (పాత చిత్రం)**

చెందిన వ్యక్తులు కొందరు శుక్రవారం బండి ఆత్మకూరు కి రావడంతో డ్రైనేజీల నిర్మాణంలో ఏం జరుగుతుందో అని శుక్రవారం అందరూ ఆలోచనలు పడ్డారు. సచివాలయ ఉద్యోగి రామభద్రారెడ్డి పట్ల దురుసుగా ప్రవర్తించారని తొడగొట్టే ప్రయత్నం చేశారని కలగొట్ల వాసులు ఆరోపిస్తున్నట్లు అక్కడున్న స్థానికులు చర్చించుకుంటున్నారని విషయం. రామభద్రారెడ్డి ప్రవర్తన విషయంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్ కూడా మరో ఆరోపణ చేశారు గతంలో రామభద్రా రెడ్డికి సంబంధించిన ఆక్రమణలు తొలగించే విషయంలో దురుసుగా మాట్లాడారని అక్బర్ పేర్కొంటున్నారు. విధినిర్వణలో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తించడం ఏమిటని ఇలాగైతే తాము ఉద్యోగాలు చేయలేమని అన్నారు. సదర్ విషయం జిల్లా పోలీసులకు సమాచారం ఉండడంతో ముందస్తు చర్యలలో భాగంగా బండి ఆత్మకూరు రామభద్ర రెడ్డి ఇంట్లో ఉన్న కలుగోట్ల వాసులను పంపించి వేసేందుకు పోలీసులు ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. ఏ ఎస్ఐ అక్బర్ తమ సిబ్బందితో అక్కడికి వెళ్లి కలగొట్ల వాసులను పంపించి వేశారు. ఈ విషయంలో ఇరువర్గాల మధ్య రాజీ ప్రయత్నాలు కూడా జరిగాయి. అయితే రాజు ప్రయత్నాలు మాత్రం ఫలించలేదు. రామ భద్రారెడ్డికి సంబంధించిన వ్యక్తి ఒకరు పంచాయతీ కార్యదర్శి అక్బర్ వద్దకు రాజీ ప్రయత్నానికి వెళ్లారు. జరిగిన విషయంపై సహాయక ఇంజనీర్ జక్రియా చేత క్షమాపణ చెప్పించాలని కోరారు అయితే ఈ విషయంలో అక్బర్ మాత్రం ససేమిరా అన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిని దూషించి విధి నిర్వహణ అడ్డుకొని తిరిగి క్షమాపణ చెప్పించడం ఏమిటని ఆ వ్యక్తిని ప్రశ్నించారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని పంచాయతీ కార్యదర్శి తేల్చి చెప్పినట్లుగా తెలుస్తోంది. తమ సిబ్బందిపై తమ ముందరనే దూషణలు చేస్తుంటే కనీసం వారించాల్సిన పంచాయతీ రాజ్ డి ఈ, ఏ ఈ లు తమకు చీమకుట్టినట్టు కూడా లేకుండా పక్కకు వెళ్లిపోయారని , వాళ్లు పర్సంటేజ్ ల కోసమే పని దగ్గరకు వచ్చి పోతున్నట్లు వారి తీరు ఉందని స్థానిక ప్రజలు తీవ్రంగానే విమర్శలు కుప్పిస్తున్నారు.

# ఫోక్సోయాక్ట్‌పై విద్యార్థులకు అవగాహన

**– ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జోస్నాదేవి**

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం దిన్నెదేవరపాడు గ్రామంలో ప్రభుత్వ హైస్కూలో విద్యార్థులకు ఫోక్సో యాక్ట్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జోస్నాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవన్నారు. 18సం॥లలోపు వయసు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండ ఫోక్సో యాక్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఫోక్సో కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టు కూడా ఉందన్నారు. ఎవరైనా పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయన్నారు. ఈ సదస్సులో రూరల్ ఎస్ఐ నరేష్,హెడ్ మాస్టర్ ఎస్ఎండి యాషిన్,టీచర్స్ చంద్రశేఖర్‌రెడ్డి, అన్నపూర్ణ, విద్య కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




**మాట్లాడుతున్న జడ్జి జోస్నా దేవి**

సూర్య
శనివారం | 22 మార్చి 2025

# లక్ష్యం మేరకు నీటికుంటల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

## – జిల్లా కలెక్టర్ రాజకుమారి



పల్లె పండుగ పనుల ప్రగతిపై కలెక్టర్లు, అధికారుల సమీక్షలో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 22న ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగాఈ లక్ష్యం మేరకు నీటికుంటల పనులను ప్రారంభించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ సచివాలయం నుంచి ప్రపంచ జల దినోత్సవం, పల్లె పండుగ పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి, డీఆర్వో రాము నాయక్, డ్వామాపీడీ వెంకటసుబ్బయ్య, పంచాయతీ రాజ్ ఎస్ఈ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 1/3వ వంతు అటవీ భూములు ఉన్నాయని, 14మండలాల్లో 48చెంచుగూడెంలలో గిరిజనులు నివశిస్తున్నారని ఆర్ఓఎఫ్ఆర్ కింద ఇచ్చిన పంట పొలాల్లో నీటినిల్వ కోసం నీటి కుంటల ఏర్పాటుకు అనుమతించాలని డిప్యూటీ సీఎంను కోరారు. నల్లమల అటవీ ప్రాంతంలో గిరిజనులకు ఇచ్చిన భూములలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అనుసంధానం చేసి ఫారం పాండ్ల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ నీటి సంరక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా 2,590 ఫారంపాండ్ల నిర్మాణ లక్ష్యానికి 1380నీటి కుంటల నిర్మాణానికి మంజూరులు ఇచ్చామని ఇప్పటి వరకు 921గ్రౌండింగ్ చేయగా 120పూర్తి చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫారంపాండ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవడంతో పాటు ఇంకా నిర్మాణం చేపట్టని 1669 ఫారంపాండ్ల గ్రౌండింగ్‌కు రైతులను మోటివేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పల్లెపండుగ కార్యక్రమంలో చేపట్టిన 854 మినీ గోకులం షెడ్ల లక్ష్యానికి గాను 555 గోకులం షెడ్లు పూర్తి చేశామని మిగిలినవి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 150.55కిమీ సిమెంట్ రోడ్ల నిర్మాణం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 146.69కి.మీ సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేసి రాష్ట్రంలోనే ప్రథమస్థానం నిలిపామని కలెక్టర్ తెలిపారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి :వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్ అధికారులు పపెద్ద ఎత్తున ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెల 25,26 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించే కలెక్టర్ల సదస్సులో వివరించాల్సిన అంశాలపై సమీక్షించారు. కేసీ కెనాల్, కుందూనది, ఎస్ఆర్‌బీసీ కాలువలపై ఆధారపడి ఉన్న 13సమ్మర్ స్టోరేజి ట్యాంకులలో పూర్తిగా నీటిని నింపాలన్నారు. జిల్లాలో ఉన్న ఆర్ఓ ప్లాంట్ల నిర్వహణ సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాలన్నారు. వడదెబ్బ, అతిసారా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ ముఖ్య కూడళ్లల్లో చలివేంద్రాలు, ట్రాఫిక్ సిగ్నల్‌ల వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ట్యాప్‌తో కూడిన మంచినీటి కుండలను ఏర్పాటు చేయాలన్నారు. నంద్యాలలో 89ఆర్ఓ ప్లాంట్లు, ఆత్మకూరులో 29, నందికొట్కూరులో 17, డోన్‌లో 28, బేతంచెర్లలో 12, ఆళ్ళగడ్డలో 23 ఆర్ఓ ప్లాంట్లతో పాటు గ్రామీణ ప్రాంతాలలో 360వెరసి మొత్తం 558 ఆర్వో ప్లాంట్లు అందుబాటులో ఉన్నాయని ప్రతినెల నీటి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలన్నారు. తీవ్ర వేసవి నేపథ్యంలో ఎండ తీవ్రతకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సూచించారు. వడదెబ్బ తగిలితే తలనొప్పి, తలతిరగడం తీవ్రమైన జ్వరం కలిగి ఉండడం మత్తునిద్ర కలవరింతలు, ఫిట్స్ లేదా పూర్తి అపస్మారక స్థితి కలుగుతుందన్నారు. ఎండ లో బయట నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్థాములు, తేనె తీసుకొనకూడదన్నారు.

## మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు

### – జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి





**కర్నూలు, మేజర్‌న్యూస్ :** మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిని శిక్షించేందుకు కఠినమైన చట్టాలు భారతదేశంలో ఉన్నాయని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి లీలావెంకటశేషాద్రి చెప్పారు. శుక్రవారం నగరంలోని జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు చట్టాలపై మార్గదర్శనం చేశారు. చాప్టర్5 మహిళలు, పిల్లలపై బిఎన్ఎస్ నేరాలు, ఫోక్సో చట్టం, ఎల్ఏడిసిఎస్ మొదలైన చట్టాలను ఆయన వివరించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠినమైన శిక్షలున్నాయని ఆయన చెప్పారు. 18 సంవత్సరాల లోపు చిన్నారులపై లైంగిక వేధింపులు ఫోక్సో చట్టం కిందకు వస్తాయని ఆయన చెప్పారు. ఫోక్సో కేసులను త్వరితగతిన విచారించేందుకు ప్రత్యేక కోర్టులున్నాయని ఆయన చెప్పారు. ఈ సదస్సులో న్యాయవాది శివరాం, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన తహశీల్దారు



**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం మండల తహసీల్దారు పద్మావతి తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పరీక్ష హాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు మరియు త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు.ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సిబ్బందికి సూచించారు.శుక్రవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షలో 538 మంది విద్యార్థులకు గాను 523 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని,15 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు విద్యాశాఖ అధికారులు యశోద ,మోహన్ రెడ్డి లు తెలిపారు

## కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ఇంటర్ ,6 వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరులోని కస్తుర్భాగాంధీ విద్యాలయాల్లో (కేజీబీవీ) ఇంటర్ తో పాటు 6వ తరగతి ప్రవేశాలకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ద్రాక్షాయని ఓ ప్రకటనలో తెలిపారు.శుక్రవారం ప్రిన్సిపాల్ ద్రాక్షాయని మాట్లాడుతూ 2025-26 విద్య సంవత్సరానికి గాను ఆరవ తరగతి ఇంటర్ తో పాటు ఏడు ఎనిమిది తరగతులలో మిగిలిన సీట్లకు సంబంధించి నేటి నుండి ఏప్రిల్ 11 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనాథలు బడిపేట పిల్లలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ కి చెందిన బాలికలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపికైన వారికి చేరవాణి ద్వారా సమాచారం ఇస్తామన్నారు. సంబంధిత విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు, తల్లిదండ్రులు లేకపోతే మరనాద్వీకరణ పత్రాలు కోలా ధ్రువపత్రం రేషన్ కార్డు తప్పనిసరి అని సూచించారు.

## ఆటో బోల్తా.. మహిళా కూలీలకు తీవ్రగాయాలు



చికిత్సలు చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలోని తుడుములదిన్నె, ఆర్ లింగందిన్నె గ్రామాల మధ్యలో కూలీ పనివారితో కొండ సుంకేసుల గ్రామానికి వెళ్తున్న ఆటో శుక్రవారం ఉదయం బోల్తా పడింది. పంట కోతల నిమిత్తం ఆళ్ళగడ్డ నుంచి కడప జిల్లా కొండ సుంకేసులకు మహిళా కూలీలతో వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జమిలా, హుసేనమ్మ, పెద్ద ఓలక్క, మేరీ, దస్తగిరమ్మ అనే మహిళా కూలీలకు తీవ్ర గాయాలు కాగా, మరికొంత మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిని 108 అంబులెన్స్ ద్వారా మాయలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కోవెలకుంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

### – మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 11వ వార్డు ఎర్రబురుజు, 2వ వార్డు నుండి 500మంది టిడిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీని వీడి వైసిపిలో చేరారు. మాడపోగు పూర్ణచంద్రుడు ఆద్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన రాజు,తిరుమలేష్ ,శ్రీనాథ్,ఆనంద్,రాజశేఖర్,అరుణ్,సాయి, మధు,చిన్ని,కిషోర్ తదితరుల కు ఎస్‌వి మోహన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి సెల్ నగర అధ్యక్షులు కమతం పరుశురాం, ఎంసి నాగరాజు, రాముడు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విరుపాక్షి ని విమర్శించే అర్హత టీడీపి నాయకులకు లేదు...

### తమ నాయకుడి మెప్పు కోసం ఇంకొకరిని విమర్శిస్తే బుద్ధి చెబుతాం..



**ఆలూరు,మేజర్ న్యూస్ :** టీడీపి నాయకులు తమ పదవుల కోసమో,తమ నాయకుడి మెప్పుకోసమో ఎమ్మెల్యే విరుపాక్షి ని విమర్శించే అర్హత లేదని మాజీ ఎంపిటిసి వైఎస్సార్సీపీ జిల్లా నాయకులు భాస్కర్ నాయుడు అన్నారు.శుక్రవారం ఆలూరు గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ నాయకులు కొంతమంది ఎమ్మెల్యే పై వినర్శలు చేస్తున్నారని కానీ అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఇంకోసారి ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు.ఎమ్మెల్యే కృషి వల్ల శనగలు కొనుగోలు చేశారని అలాగే జడ్పి సమావేశంలో ఆలూరు సమస్యలపై గళమెత్తారని వారు తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు అరికెర వీరేష్,నాగేంద్ర, దేవరాజ్, బాబు,రామలింగ,భాష, తిక్కస్వామి, వరుణ్ పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం



**కర్నూలు టౌన్, మేజర్ న్యూస్ :** లల్లా కురువ సంఘం ఆద్వర్యంలో నగరంలోని పెద్దపాడు రోడ్డు లోని ఏపి ఆదర్శ పాఠశాల పక్కన నిర్మాణంలో ఉన్న శ్రీ బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం నిమిత్తం కల్లూరు మండలం పందిపాడు గ్రామ కురువ సంఘం వారు శుక్రవారం తమవంతుగా రూ. 43,200లు నగదును విరాళం అందచేశారు. ఈ విరాళాన్ని కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకె రంగస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ,కోశాధికారి కెసి నాగన్న,మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్ నాగన్న,నగర అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు, తిరుపాల్,పెద్దపాడు పుల్లన్న,కమిటీ సభ్యులు భీష్ముడు,డి బీసన్న, పెద్ద మద్దిలేటి, కె రాముడు, కెపి నాగన్న, బొజ్జన్న గారి మద్దిలేటి తదితరుల సమక్షలలో అందచేశారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రంగస్వామి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం, కమ్యూనిటీ హాల్,విద్యార్థుల హాస్టల్ నిర్మాణాలకు దాతలు ముందుకొచ్చి విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

### నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై

# ప్రజలకు అవగాహన కల్పించాలి

- మహిళల, చిన్నారులపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి ఉంచాలి
- రౌడీయిజం తగ్గించే దిశగా రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా





**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మహిళల, చిన్నారులపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి ఉంచినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ కొరకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించారు. పెండింగ్ కేసులు, వాటి స్థితిగతులను సీసీటీఎన్ఎస్ నందు అప్లోడ్ చేసిన వాటి ఆధారంగా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు, పురోగతిపై ఆరా తీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను పట్టుకోవాలని సూచించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. తప్పిపోయిన బాలురు, బాలికల యొక్క విషయాలలో త్వరితగతిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారి ఆచూకీ తెలుసుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించాలని అన్నారు. స్కూల్స్, కళాశాలలు, హాస్టల్స్‌లలో విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అవగాహన కల్పించాలని అన్నారు. రౌడీయిజం తగ్గించే దిశగా రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవాల్సిన చర్యలు,హెచ్చరిక బోర్డులు, క్యాట్ ఐస్, రోడ్డు బోర్డర్ లైన్స్ ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీపీవో మంద జావళి, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, డీఎస్పీలు ప్రమోద్, రామంజి నాయక్, ట్రైనీ డీఎస్పీ రాజసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సరాయిబెల్లం విక్రయిస్తే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి

**కోసిగి మేజర్ న్యూస్:** దుకాణదారులు అక్రమంగా సారా తయారీ బెల్లంను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి అన్నారు. శుక్రవారం కిరాణ, జరనల్‌స్టోర్ దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధికారులు శ్రీదేవి, హనుమంతరావు, సుధీర్‌బాబు అధికారుల ఆదేశాల మేరకు ఈసమావేశం చేపట్టామన్నారు. నాటుసారా నిర్మూలకోసం నవోదయం 2.0 అనే కార్యక్రమాన్ని ఫిబ్రవరి 19వతేదీ నుండి ప్రారంభించామన్నారు. నాటుసారా బెల్లంను 0.5కిలోలపైన బెల్లం విక్రయించరాదని అలా విక్రయిస్తే నేరన్నారు. కిరాణషాపుల్లో కాకుండా ఇతర ప్రదేశాల్లో అక్రమంగా నిల్వచేయరాదన్నారు. అలాంటివారు ఎవరైనా విక్రయిస్తున్నట్లు 9440902580 అనే నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** 20ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బేడ బుడగ జంగం కులాన్ని గుర్తించి ఎస్‌సి హోదా పునరుద్ధరణకై క్యాబినెట్ అసెంబ్లీలో ఆమోదించిన కూటమి ప్రభుత్వానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్‌సిఎస్‌సిలో కూడా ప్రక్రియను వచ్చే విద్యా సంవత్సరం మొదలయ్యేలోపు పూర్తి చేయాలని కోరారు. జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్,సత్య కుమార్ యాదవ్, డొల్ల బాల వీరాంజనేయ స్వామి,నంద్యాల ఎంపి బైరెడ్డి శబరితో పాటు మా జాతికి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలో చట్టసవరణ జరిగి న్యాయం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి గోకారి,బాదిక సుంకన్న, సిరివాటి రంగస్వామి, కొండ్ర ఎల్లప్ప, ఈబూది సుంకన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వం పై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు, అన్ని జిల్లాల న్యాయస్థా నాల్లో మధ్యవర్తిత్వం అందుబాటులోకి వచ్చిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది చెప్పారు. రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ ఆదేశాలతో ఈ నెల 17 నుండి 21వ తేదీ వరకు మధ్యవర్తిత్వంపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కబర్ది మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ఏ విధంగా చేయాలన్న అంశంపై న్యాయవాదులకు 40 గంటల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రోసీజర్ కోడ్‌లోని సెక్ష న్ 89 కింద పరిగణించేదా మధ్యవర్తిత్వమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి చెప్పారు. దీని వల్ల కోర్టులో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించుకోవచ్చని ఆయన చెప్పారు. కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాల న్యాయవాదులు, సామాజిక సేవా కార్యకర్తలు పాల్గొన్నారు. కేరళ నుండి వచ్చిన మధ్యవర్తిత్వం శిక్షణ సిబ్బంది సురేష్, జ్యోతి గోపినాధన్ న్యాయమధ్యవర్తిత్వంపై శిక్షణ ఇచ్చారు.

# మాలల సింహగర్జన తాత్కాలికంగా వాయిదా



మాట్లాడుతున్న యాట ఓబులేష్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 23న తిరుపతిలో జరగాల్సిన మాలల సింహగర్జన తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మాలమహానాడు నాయకుడు యాట ఓబులేష్ తెలిపారు. శుక్రవారం మాధవినగర్‌లోని మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు దళిత నాయకులపై, ప్రజా సమస్యలపై పోరాడే వారిపై నిఘా పెట్టడం అన్యాయమని అన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం దారుణమని ఆయన పోలీసులపై మండిపడ్డారు. త్వరలో సభను ఏర్పాటు చేసే కార్యక్రమం ప్రకటిస్తామన్నారు. దళిత ఉద్యమ నాయకులు,మాల సంఘాలతో మాత్రమే సభ నిర్వహిస్తామని ఈ సభ అంతం కాదు ఆరంభమని ఎన్ని శక్తులు అడ్డుపడినా ఎవ్వరు ఆపలేరని ఆయన అన్నారు. ప్రభుత్వ నివేదిక ప్రకారం ఈ సభకు 10లక్షలమందికి పైగా వస్తారని తెలిసి సభకు అనుమతి ఇవ్వకుండ ప్రభుత్వం,పోలీసులు అడ్డుకోవడం జరిగిందని మండిపడ్డారు. మాల జేఏసి ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు ధనశేఖర్, జేఏసి సహాయ కార్యదర్శి చిరంజీవి, రాయలసీమ నాయకులు ఓబులేష్‌లు త్వరలో బలమైన కార్యచరణతో తేదీని నిర్ణయించి తిరుపతి వేదికగా సభ జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య,అనిల్, రాజు,మౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ పదోన్నతుల కొరకు దేహదారుఢ్య పరీక్షలు



కొలతలు పరిశీలిస్తున్న ఎక్సైజ్ కమీషనర్ శ్రీదేవి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎస్ఐ పదోన్నతుల కొరకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రాయలసీమలోని 17 పోస్టులకు గాను జూనియర్ అసిస్టెంట్లకు ఎస్ఐ పదోన్నతుల కోసం దేహదారుఢ్య పరీక్షలు స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించినట్లు తెలిపారు. 17మందికి గాను 16మంది క్వాలిఫై కావడం జరిగిందని మెడికల్ టెస్టుల అనంతరం పూర్తి స్థాయి నివేదిక తెలియజేస్తామన్నారు. జిల్లా అధికారి సుధీర్‌బాబు, ఏఈఎస్ రాజశేఖర్‌గౌడ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ రామకృష్ణ, ఎక్సైజ్ సిఐ చంద్రహాస్, ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలి



వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి కృష్ణ, మధు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధి కూలీలతో కలిసి ఈఓఆర్‌డి నాగేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పది వారాలుగా కూలీలకు బిల్లులు చెల్లించలేదని దీంతో కూలీల కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఉపాధి వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ విషయం నేడు జిల్లాకు వస్తున్న డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు తెలియజేయాలన్నారు. జమ్మన్న,గోపి, శేఖర్,కృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దంత వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** దంత వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నోటి ఆరోగ్యమే దేహ ఆరోగ్యమని డాక్టర్ కుల శేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ కులశేఖర్ మాట్లాడుతూ, నోటి ఆరోగ్యమే దేహ ఆరోగ్యమని , నోరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పొగాకు పాన్ జర్ధ, ఖైనీ తదితర వాటి జోలికి పోకుండా ఉండాలని సూచించారు. పత్తికొండ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ కల్పన, సీనియర్ వైద్యులు డాక్టర్ ఆదినాగేష్, సిబ్బంది దేవయ్య, కాశీమ్, భూషయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మూడోరోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**:- 293మంది గైర్హాజరు :- పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్ అబ్రం**



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలో 2025పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మూడోరోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. కర్నూలు జిల్లా నుండి పరీక్షకు 31,686మంది విద్యార్థినీ,విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా వారిలో మొత్తం 31,393 మంది హాజరయ్యారు. మిగతా 293మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలను పర్యవేక్షించడానికి రాష్ట్ర పరిశీలకులు (జాయింట్ డైరెక్టర్) ఎస్ అబ్రం ఒకటి, జిల్లా అబ్జర్వర్ 1 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. జిల్లా విద్యా శాఖ అధికారి 6పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. సహాయ కమీషనర్ ప్రభుత్వ పరీక్షల విభాగం వారు 3 కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు 42పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్లు 34 పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యా శాఖ అధికారి తెలిపారు.

**దూరవిద్యలో 93మంది గైర్హాజరు :** పదో తరగతి దూరవిద్య ద్వార 821మంది విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 728మంది పరీక్షకు హాజరు కాగా 93మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలకు సంబంధించి మొత్తం 20పరీక్షా కేంద్రాలకు గాను కర్నూలు 20మంది సిట్టింగ్ స్క్వాడ్,ఫ్లయింగ్ స్క్వాడ్లు 20పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి పేర్కొన్నారు.

సూర్య



# బనగానపల్లె మండలాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతాం - మంత్రి బి.సి




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండలాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్ల భవనాలు, పెట్టుబడులు మరియు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారంనాడు పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సమావేశ భవనం నందు ఎంపిపి మానసవీణ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. వారు కార్యాలయానికి చేరుకోగానే అధికారులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సి.ఎం పవన్ కళ్యాన్, సి.ఎం చంద్రబాబు నాయుడు ఇదే విషయాన్ని సూచించడం జరిగిందన్నారు. అలాగే రెవెన్యూ సిబ్బంది భూ సమస్యలను రైతులకు అందుబాటులో ఉండి పరిష్కరించాలని తెలిపారు. వేసవిలో సైతం ఎస్.ఆర్.బి.సి కాల్వ ద్వార పంట పొలాలకు నీరు అందిస్తున్నామని అన్నారు. అలాగే గోరుకల్లు రిజర్వాయర్ ద్వార నీటిని నిల్వను ఉంచి ప్రజలకు నీరందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వార సామూహికంగా ఇచ్చినట్రాక్టర్‌లవివరాలు సేకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పత్తి రైతుకు లబ్ది చేకూరేలా వ్యవసాయ సంబంధి త పరికరాలు, స్పేయర్లు, పైపులు, ఇతర పనిముట్లు అందించేలా మంత్రి వర్గంలో చర్చిస్తామన్నారు. బనగానపల్లె మండల పరిధిలో దాదాపుగా 28కోట్ల రూపాయలతో సీసీ రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేయడం తోపాటు గ్రామాల్లో ఒక్క రోడ్డు కూడా వేయని దుస్థితి నెలకొందన్నారు. అలాగే పడమటిపల్లెలకు త్రాగు, సాగు నీరు అందించే దద్దనాల ప్రాజెక్టుకు 25లక్షల రూపాయల సొంత నిధులతో మరమ్మత్తులు చేయించి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. విద్యారంగంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందని గత పాలకులు చేసిన పాపాల కారణంగా నిధుల కొరత ఉన్నప్పటికీ అర్థాంతరంగా నిలిచిపో యిన పనులకు నిధులు కల్పించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి నాడు - నేడు అంటూ పనులను మధ్యలోనే వదిలే శారని ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లు పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నారు. వైద్య రంగంలో 25లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందించడంతోపాటు ఎన్.టి.ఆర్ వైద్య సేవలను మార్పులు చేయడంజరిగిందన్నారు.పునరుద్పాదక, విద్యుత్‌కు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి పథకం ద్వార సోలార్ ఉపయోగించి మనమే విద్యుత్‌ను తయారు చేసుకోవచ్చని ప్రతి ఒక్కరి ఇళ్లపై సోలార్ ప్లేట్లు అమర్చుకోవాలని వారు తెలిపారు.



బి.సికి చిత్రపటం బహూకరిస్తున్న ఈ.ఒ.ఆర్డీ

# పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ అధికారులు తనిఖీ



పరీక్ష కేందాలను తనిఖీ చేసిన స్క్వాడ్ అధికారులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** కేంద్రమైన మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర,బాలికల, సెయింట్‌ఆన్స్ ఉన్నత పాఠశాలలలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు మహనంది ఎంఈఓ రామసుబ్బయ్య,బండిఆత్మకూర్ డిప్యూటీ తహసీల్దార్ గురునాధ్‌లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిగదికి వెళ్లి విద్యా ర్థులు పరీక్షరాస్తున్న తీరును పరిశీలించారు. అలాగే వారికి కల్పించిన మౌలిక వసతులపై స్థానిక అధికారులను ఆరాతీశారు.మూడు పరీక్షా కేంద్రాలలో 751 మందికి గాను 738మంది విద్యార్థులు హాజరు కాగ 13 మంది గైర్హాజరయ్యారన్నారు.వీరి వెంట మండల పరిశీలకులు ఎంఈఓలు అనురాధ,న్యాంతుల్లాలు ఉన్నారు.

## కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి..ప్రిన్సిపాల్ రూబీన

**గడివేముల మేజర్ న్యూస్:** కస్తూరిబా పాఠశాలలో ఆరవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరము మరియు ద్వితీయ సంవత్సరం 2025-26 విద్యా సంవత్సరానికి సీట్ల భర్తీ కొరకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నానని విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ రుబీనా అన్నారు. ఆరవ తరగతిలో 40 సీట్లు, ఎంపీసీ ఇంటర్ ఫస్టియర్ 40 సీట్లు, ఎంపీసీ ఇంటర్ సెకండియర్ 16 సీట్లు ఖాళీలు ఉన్నాయని, అనాధలు, ఎస్సీ, ఎస్టి, బీసీ మైనారిటీ, పేద బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 22 నుండి వచ్చే నెల 11వ తేదీ వరకు చివరి తేదీ ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి అన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరు గ్రామంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరం కు సంబంధించి ఆరో తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీట్లు కొరకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ .సుందర కవిత తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఆరవ తరగతిలో 40 సీట్లు మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంఈసీ గ్రూపుకు 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ దరఖాస్తులను apkgbv.apcfss.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తులను ఈనెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దరఖాస్తులకు ముఖ్యంగా బడిబయట పిల్లలు, డ్రా పౌట్స్ (బడి చదవడానికి స్తోమత లేక మానేసిన విద్యార్థులు)కు ప్రాధాన్యత ఉంటుందని అలాగే పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం వస్తుందన్నారు.ఈ సదావకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.ఇతర వివరాలకు ప్రిన్సిపల్8639926506నంబర్‌కి సంప్రదించాలన్నారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న ఐదు కేంద్రాలను శుక్రవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి తైమూర్‌భాష తనిఖీ చేశారు. అలాగే రామళ్ళకోట గ్రామంలోజి జడ్పిహెచ్‌ఎస్ పరీక్ష కేంద్రాన్ని అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్‌భూషణ్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఇంగ్లీస్ పరీక్షకు మండలంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో 925 మంది విద్యార్థినీ, విద్యార్థులకు గాను 917 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షకు హజరైనట్లు అధికారులు తెలిపారు.

## ప్రతి పశువుకు గాలికుంటు టీకా వేయించాలి



**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** పశువుల యజమానులు ప్రతి ఒక్కరు తమ పశువులకు గాలికుంటు టీకాలను తప్పని సరిగా వేయించాలని విజయవాడ నుంచి వచ్చిన రాష్ట్ర పశు సంవర్ధనశాఖ స్పెషల్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి కోరారు రాష్ట్రంలో పశువులకు గాలి కుంటు టీకాలు సక్రమంగా వేస్తున్నారా లేదా అని తెలుసుకునేందుకు ఆయన పర్యటిస్తున్నారు. అందులో బాగంగా శుక్రవారం గోనెగండ్ల మండలంలోని వీరం పల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయన పశువుల యజమానులతో మాట్లాడారు. పశువులకు వైద్యసేవలు సకాలంలో అందుత ఉన్నాయా లేదా. టీకాలు సక్రమంగా వేస్తున్నారా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. టీకాలు వేయించడం వల్ల పశువులకు కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రవ లంలో కర్నూలు జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ వెంకటేశ్వర్లు, మహుమ్మద్ ఆలీ, తిప్పనూరు సంచాలకులు విజయ్కుమార్, ఇస్మాయిల్, శసాద్బాగం, రైతులు పాల్గొన్నారు.

## తెలుగు పండితునికి ప్రశంసలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** కర్నూలు టీజీవీ కళా క్షేత్రంలో శుక్రవారం "ప్రపంచ కవితా దినోత్సవం "సందర్భంగా సాహితీ స్రవంతి కర్నూలు శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో "కవిత్వంతో కాసేపు"అనే అంశంపై కవి సమ్మేళనం, సదస్సు నిర్వహించారు. నంద్యాల పట్టణానికి చెందిన తెలుగు పండితులు అన్నెం శ్రీనివాస రెడ్డి తెలుగు కవిత్వం వర్తమానస్థితి గురించి మాట్లాడారు. అనంతరం తెలుగు భాష వైభ వాన్ని కవిత రూపంలో వినిపించి ప్రశంసలు అందుకున్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల రఘుబాబు శ్రీనివాస రెడ్డిని అభినందించారు.

# మంత్రి ఫరూక్ సతీమణి మృతి బాధాకరం

(మొదటిపేజి తరువాయి..)



మంత్రి ఫరూక్‌ను పరామర్శిస్తున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి తదితరులు



నివాళులర్పిలస్తున్న టీడీపీ యువనాయకుడు భూమా విఖ్యాతరెడ్డి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

తెలియజేశారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిలు శుక్రవారం మంత్రి ఫరూక్‌తో పాటు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ ఆమె మృతికి సంతాపం తెలిపారు. ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి మాట్లాడుతూ మంత్రి ఫరూక్ సతీమణి షహనాజ్ అకస్మికంగా మృతి చెందడం షాక్‌కు గురిచేసిందన్నారు. ఆమె మరణం పట్ల ఫరూక్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మాజీ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ న్యాయశాఖ మంత్రి ఫరూక్ సతీమణి షహనాజ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి ఫరూక్‌కు వారి కుటుంబానికి అల్లా మనోధైర్యాన్ని అందించాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల తరపున మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, పాంషావలిలు పత్రికాముఖంగా మంత్రి ఫరూక్ సతీమణి షెహనాజ్ మృతికి సంతాపం తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో శుక్రవారం వేకువజామున మంత్రి సతీమణి మృతి చెందడం బాధాకరమని నంద్యాల జిల్లా బీజేపీ అభిరుచి మధు పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానారు. నంద్యాల, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, శిల్పా చక్రపాణిరెడ్డిలతో పాటు ఆళ్ళగడ్డ దివంగత భూమా నాగిరెడ్డి కుమారుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డితో పాటు పలువురు ఫరూక్‌కు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



మంత్రి ఫరూక్‌ను ఓదారుస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు



మంత్రి ఫరూక్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

### మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సతీమణి షహనాజ్ మృతి పట్ల

## మంత్రి టిజి.భరత్ సంతాపం



**కర్నూలు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మైనారిటీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సతీమణి షహనాజ్ మృతి పట్ల రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షహనాజ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి ఫరూక్ గారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు.

# ఎంపిపి రేసులో దేశాయి లక్ష్మీదేవి

**రెండు పర్యాయాలు ఎల్.బండ గ్రామ సర్పంచ్‌గా గెలుపు**


దేశాయి లక్ష్మీదేవి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి మండల ప్రజాపరిషత్ అధ్యక్ష (ఎంపిపి) రేసులో ఎల్.బండ గ్రామానికి చెందిన దేశాయి లక్ష్మీదేవి రేసులో ముందున్నారు. ఈమె గతంలో రెండు పర్యాయాలు ఎల్.బండ గ్రామ సర్పంచ్‌గా కూడా గెలిచిన సంగతి తెలిసిందే. అదేవిధంగా దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి రాజకీయంలో మండలంతోపాటు జిల్లా నాయకుడిగా ప్రజలలో మంచి గుర్తింపు ఉంది. అలాగే ఎల్.బండ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన సమయంలో దేశాయి లక్ష్మీదేవి గ్రామ అభివృద్ధిలో తనదైన మార్కును సాధించింది. ఒకవైపు కుమారుడి రాజకీయ అనుభవం, మరోవైపు రెండు పర్యాయాలు సర్పంచ్‌గా గెలిచిన అనుభవం రెండు వెరసి నేడు వెల్దుర్తి మండల ఎంపిపి రేసులో ముందున్నారు. వివిధ కారణాలతో వెల్దుర్తి ఎంపిపిగా ఉన్న బొమ్మన సరళారెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడటంతో ఎంపిపిగా దేశాయి లక్ష్మీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకునేట్లు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. దీంతో మండలంలో 17 ఎంపిటిసి స్థానాలు ఉండగా అందులో 14 ఎంపిటిసిలు వైయస్ఆర్‌సిపి ఖాతాలో ఉన్నాయి. మూడు ఎంపిటిసి స్థానాలు మాత్రమే తెలుగుదేశం పార్టీ సభ్యులు ఉన్నారు. ఈనెల 27వ తేది ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, అదేరోజు దేశాయి లక్ష్మీదేవి ఎంపికను ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం ఉందని ప్రజలప్రతినిధులు చర్చించుకుంటున్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు..ఎంఈఓ ఇందిరా

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరగుతున్నట్లు మండల విద్యాశాఖాధికారిణీ ఇందిరా పేర్కొన్నారు. శుక్రవారం ఆమె పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంగ్లీష్ పరీక్షకు 926 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 917 మంది హాజరైయ్యారని, 9మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారన్నారు. విద్యార్థులు పరీక్షలు వ్రాసేందుకు అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు చేశామన్నారు.

## ఈ నెల 27 న కృష్ణగిరి మండల కో..ఆప్షన్ సభ్యుడి ఎన్నిక



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండల కో ఆప్షన్ సభ్యుడి ఎన్నిక ఈ నెల 27 న మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో నిర్వంచనున్నట్లు ఎన్నికల అధికారి సెక్యూరు సిఈఓ తెలిపారు. ఈ ఏడాది జనవరి 1న మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్.షాలుమియా ఉరఫ్ నక్క శాలు అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో కో ఆప్షన్ సభ్యుడి ఎన్నిక అనివార్యమైంది. కో ఆప్షన్ సభ్యుడి ఎన్నికను సంబంధించిన వివరాలను ఎన్నికల అధికారి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.మోహన్‌కుమార్,కార్యాలయం పరిపాలన అధికారి రామస్వామి పాల్గొన్నారు.

## ఆలూరు ఎస్సై గా షేక్ .మహబూబ్ బాష బాధ్యతలు..



**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండల ఎస్సైగా షేక్ మహబూబ్ భాష శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న దిలీప్ కుమార్ హొలగుంద కు బదిలీ కాగా హొలగుంద పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్సైగా పనిచేస్తూ పోస్టులో భాగంగాఆలూరుఎస్సైగా భాధ్యతలు అప్పచెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మట్కా, సారా, కర్ణాటక మద్యంతో పాటు పేకాట లాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే సమస్యాత్మక గ్రామాలను గుర్తించి పోలీసు పికెట్ ఏర్పాటు చేస్తామన్నారు.

## చిన్నమర్రివీడు మద్యం బెల్ట్‌షాప్ పై దాడి.. కేసు నమోదు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గోనెగండ్ల మండల పరిధిలోని చిన్నమర్రివీడు గ్రామ శివార్లలో ఉన్న మద్యం బెల్టా షాప్ పై దాడులు నిర్వహించి షాప్ను నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేసినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ చిన్నమర్రివీడు గ్రామం శివార్లలో అక్రమ మద్యం బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం దాడులు చేశామని నిర్వాహకుడు వెంకటేశ్వర్లు బంక్ ఏర్పాటు చేసుకొని అందులో మద్యంను అక్రమంగా అమ్మకాలు జరుపుతున్నడాన్ని గమనించి దాడులు నిర్వహించగా బంక్లో 50 మద్యం బాటిళ్లు పట్టుకొని సీజ్ చేసి నిర్వాహకుడు వెంకటేష్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## శ్రీశైలం పాదయాత్రికులకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు


ఉచితంగా మందులు అందజేస్తున్న ఆర్ఎంపీ వైద్యులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ఉగాది పర్వదినం ను పురష్కరించుకోని కర్ణాటక నుంచ శ్రీశైలం కు పాదాయత్రద్వార వెళ్లే భక్తులకోసం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో ఫార్మసిస్టు కృష్ణకుమార్, జిల్లా ఆర్ఎంపీ సంఘం నాయకులు ఉస్మాన్మయ్య. జీ నాగేశ్వరరెడ్డి ఉచిత వైద్యశిబిరం ను ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంను శుక్రవారం ఎల్ఐసీ సీనియర్ బిజినెష్ ఆసోసియేట్ పాటిల్ తిమ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక నుంచి శ్రీశైలం కు పాదయాత్ర ద్వార వెళ్లే భక్తులు మండుటెండలో వెలుతుంటారు. దీనికి తోడు సూదూరం సాగే పాదయాత్ర కావున వారికిఎండవడసోకకుండా, కాళ్లనొప్పులు, జ్వరం రాకుండా ఉండేందుకు గాను ఉచితంగా మంద లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఈద్గాలో నమాజు సౌకర్యాల ఏర్పాటు పరిశీలన


సామూహిక సమాజుకు ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న వైఎస్సార్సిపి మైనారిటీ నాయకులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలో ఈ నెల 31 లేదా ఏప్రిల్ 1ద తేదిన నిర్వహించే రంజాన్ పండుగను పురస్కరించుకోని ఈద్గా మైదానంలో నమాజు ఆచరించటానికి కావసిన సౌకర్యాల ఏర్పాటును స్థానిక వైఎస్సార్సిపి నాయకులు చక్రం ముల్లా షబ్బీర్ ఆహ్మద్, పార్టి మండల ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్ బాషలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈద్గా మైనంలో పండుగ పర్వదినాన సుమారు 10 వేల మందికి పైగా ముస్లీం సోదరులు ప్రత్యేక నమాజును ఆచరిస్తారని, ఈ ఏడాది మార్చి నెల ప్రారంభం నుండే ఏండా వేడిమితో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదౌతుడుంటంతో ఈద్గా మైదానంలో సామూహిక నమాజు ఆచరించటానికి ఇబ్బంది కలగకుం డా సుమారు 3 ఏకరాల విస్తీర్ణంలో షామీయానాలతో పందిర్లు ఏర్పాటు చేసి, వేసవి తాపాన్ని తీర్చుకోనేందుకు త్రాగునీటిని సౌకర్యాన్ని ఏర్పాటు చేసి, ఇరువైపుల రాకపోకలకు రస్తాను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. వారి వెంట ప్రభుత్వ ఖాజీ యూనుస్బాష, వైఎస్సార్సిపి నాయకులు ముల్లా షఫీ, ముల్లా.చాంద్బాష ఫ్రూట్ షేక్షా, మాలిక్బష, సప్లయర్స్ యజమాని మబుపీరా, షాబుల్ తదితరులు ఉన్నారు.

# సాయిరాం హాస్పిటల్ లో విజయవంతంగా లాపరోస్కోపిక్ సర్జరీ

**ఎమ్మిగనూరులో మొట్టమొదటిసారిగా లాపరోస్కోపీ ద్వారా కిడ్నీలో 10 ఎంఎం స్టోన్ తొలగింపు**
**ఒక గంటలోపు పూర్తయిన శస్త్రచికిత్స**
**ఆసుపత్రిలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు**
**స్వస్థ గ్రూపు నిర్వాహకులు వెల్లడి**


సాయిరాం ఆసుపత్రి సిబ్బంది

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** 'ప్రజలు పలు రకాల ఆరోగ్య సమస్యలు కోసం అనేక రకాల శస్త్రచికిత్సల కోసం ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి పెద్ద పెద్ద నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవి. అటువంటిది ఎమ్మిగనూరు పట్టణంలో అధునాతనమైన పరికరాలతో ఇక్కడి ప్రజలకు ఆధునిక వైద్యం అందించాలన్న లక్ష్యంతో 'స్వస్థ గ్రూప్స్ సాయిరాం హాస్పిటల్'ను నెలకొల్పడం జరిగింది' అని ఆ హాస్పిటల్ నిర్వాహకులు జహీర్ ముల్లా, నరసింహ గౌడ్,మేనేజర్ సురేష్‌లు తెలిపారు. మొట్ట మొదటిసారిగా యుఆర్ ఎస్ ఎల్ డిజే స్టెంటింగ్ యురాలజీ ద్వారా వైద్యులు డాక్టర్ నిఖిల్, డాక్టర్ చంద్ర శేఖర్‌ల ఆధ్వర్యంలో లాపరోస్కోపీ ద్వారా ముగ్గురికి విజయ వంతంగా శస్త్రచికిత్సను పూర్తి చేశారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు కిడ్నీలో 10 యంయం స్టోన్ను తొలగించడం జరిగిందని స్వస్థ గ్రూపు నిర్వాహకులు తెలిపారు. ఎమ్మిగనూరులో తొలిసారిగా లాపరోస్కోపీ ద్వారా కిడ్నీలో ఉన్న రాయిని ఒక గంటలోపే దిగ్విజయంగా తొలగించడం జరిగిందన్నారు. సాయిరాం హాస్పిటల్‌లో అన్ని రకాల జబ్బులకు సంబంధించిన రోగులకు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు పూర్తిగా ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సాయిరాం హాస్పిటల్‌లో అన్ని వ్యాధులకు సంబందించిన వైద్యులు అందుబాటులో ఉంటూ, ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు. స్వస్థ గ్రూపు ఆధ్వర్యంలో సాయిరాం హాస్పిటల్ ప్రారంభమైన నెలరోజుల్లోనే డెలివరీలు, అపెండిక్స్, హెర్నియా వంటి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని స్వస్థ గ్రూప్స్ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యవసర కేసులకు ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యం అందిస్తారన్నారని స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్యం అందించేందుకు సాయిరాం హాస్పిటల్ అన్ని హంగులతో అందుబాటులోకి రావడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీశైలం వెళుతున్న కన్నడిగులకు అన్నదానం .. మాండ్ర

**-: చౌడేశ్వరి దేవి ఆలయంలో అన్నదాన కార్యక్రమం**
**-: మాండ్రను సన్మానించిన కమిటీ సభ్యులు**



**నందికొట్కూర్ రూరల్ మేజర్ న్యూస్ :** ఉగాది పండుగ సందర్భంగా కాలినడకన వెళుతున్న కన్నడ భక్తులకు నందికొట్కూరు పట్టణంలోని చౌడేశ్వరి దేవాలయంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ప్రారంభించారు. ముందుగా చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో జరుగుతున్న ఉగాది ఉత్సవాలకు కన్నడ భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో కాలినడకన శ్రీశైలం చేరుకొని శివపార్వతులకు పూజారి కార్యక్రమాలు నిర్వహించుకోవడం చాలా సంతోషం అన్నారు. కాలినడకన బయలుదేరిన భక్తులకు అన్నదానం చేయడం ఎంతో మహా భాగ్యమని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దేవాలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులు మాండ్ర సోదరులకు పూలమాలవేసి దుశాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు దేశెట్టి శ్రీనివాసులు, వేణు, మల్లికార్జున్ రెడ్డి, ఐ టీడీపీ నాయకులు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్ల నమోదుపై పార్టీ నాయకులకు సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.ఓ అనురాధ

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో, పోలింగ్ కేంద్రాల ఆధునీకరణ, కొత్త కేంద్రాల గుర్తింపు, ఓటర్ల నమోదు తదితర అంశాల పై ఆర్ఓ అనురాధ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ, 18సంవత్సరాలు నిండిన యువకులు ఆన్‌లైన్‌లో ఫారం–6 ద్వారా ఓటరు నమోదు చేసుకోవచ్చున్నారు. ఏడు రోజుల్లో విచారించి ఓటు హక్కు కల్పిస్తుందన్నారు. ఓటరు జాబితాలొఓ ఎవరైనా ఓటరు మృతిచెందిన వారు ఉన్నట్లయితే వివిధ రాజకీయ పార్టీలు తమ దృష్టికొచ్చినట్లయితే మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. ఈ ఓటర్ల జాబితా తప్పు ఒప్పుల సవరణ చేసుకోవడానికి ప్రతినెల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక పోలింగ్ కేంద్రంలో 14మందికంటే ఎక్కువ ఓటర్లు ఉంటే అడిషనల్‌గా మరో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీలు సలహాలు, సూచనలు ఇస్తే తప్పుల తడకలు లేకుండా ఓటర్ల జాబితాను తయారు చేయవచ్చున్నారు. వివిధ రాజకీయ పార్టీలు ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలని సూచించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం, పెద్దకడుబూరు, కోసిగి, కౌతాళం, తహశీల్దార్లు రవి, ప్రియదర్శిని, రుద్రగౌడ్, రజినీకాంత్‌రెడ్డి, మంత్రాలయం ఉప తహశీల్దార్ గురురాజారావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:**

వెల్దుర్తి మండల జనరల్ సెక్రటరీగా తనపై నమ్మ కంతోనియమించినందుకు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు గోవర్ధనగిరి గ్రామానికి చెందిన దలవాయి కేశవ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కర్నూలు నగరంలోని పత్తికొం డ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ స్వగృహానికి చేరుకొని ఆమెకు పుష్పగుచ్ఛం అందించి దలవాయి కేశవ్ కృతజ్ఞతలు తెలిపి, వైయస్ఆర్‌పార్టీకి మండలంలో రాబోయే రోజులలో పూర్వవైభవం తీసుకొచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు సంజీవరెడ్డి, సీతారామయ్య, శేఖర్‌చౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**– ప్రారంభించిన మాజీరాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**



**కర్నూలు, మేజర్ న్యూస్ :** నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం లో ఆ సంస్థ మాజీ చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 190 వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి తోపాటు మెడికవర్, శాంతిరాం హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు . అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో 190వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు .ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు కంటి సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స పొందితే అందత్వం వంటి తీవ్ర సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ఆయన తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి ఇలాంటి కంటి వైద్య శిబిరాలను మరెన్నో నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాల నుండి సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని చెప్పారు .ముఖ్యంగా కంటికి అందించిన సమస్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు.

# సభ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లాలోని పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలో ఫారంఫండ్ భూమి పూజకు వస్తున్న సందర్భంగా బహిరంగ సభ ప్రాంగణాన్ని ఏర్పాట్లను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు. డిప్యూటీ సిఎం పర్యటనను విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చింతా సురేష్, సుబ్బయ్య, టిడిపి నాయకులు గోవిందరెడ్డి, మోహన్‌రెడ్డి, పుల్లారెడ్డి, శివుడు, విశ్వేశ్వర్‌రెడ్డి, విజేయుడు, రాజన్న,సర్కార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతులు కొన్ని పద్ధతులతో అధిక ఆదాయం పొందవచ్చు




శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ జాన్సన్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలోని అసోసియేట్ డైరెక్టర్ కార్యాలయంలో శుక్రవారం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ జాన్సన్ అధ్యక్షత వహించి పలు సూచనలు చేశారు. వరిలో విడుద లకు సిద్ధంగా ఉన్న 12 రకాల క్షేత్ర ప్రదర్శనను శాస్త్రవేత్తలు, వ్యవయసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రవికుమార వరి రకాల ప్రాముఖ్యతను తెలిపారు. రబీలో శనగ పండించే రైతులు ఖరీఫ్‌లో పంట పొలం ఖాళీగా ఉంచకుండా ఏ పంట వేసుకోవాలి అనే అంశంపై చర్చించి వారి అనుభవాలను వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు. ఏడీఆర్ జాన్సన్ రైతులకు ఖరీఫ్‌లో మొక్కజొన్న, సజ్జలు, కొర్రలు, సోయాచిక్కుడు వంటి పంటలను శనగ పంట వేసే ముందు వేసుకోవడం వల్ల రైతులు అధిక ఆదాయంతో పాటు నేల ఉష్ణోగ్రత్తలను తగ్గించి సేంద్రియ శాతం, నేలలో తేమ శాతం, పోషకాల లభ్యత పెంపొందించుకోవచ్చన్నారు. డీఏఓ మురలీకృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్‌లో కోవెలకుంట్ల, డివిజన్ పరిధిలో దాదాపుగా 65వేల హెక్టార్లు పంట పొలం ఖాళీగా ఉంచడం వల్ల దాదాపు రూ.32కోట్లు సంవత్సరానికి రైతాంగానికి నష్టం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంట పొలం ఖాళీ ఉంచకుండా శనగను అంతరపంటగా వేసుకోవడం వల్ల కూడా అధిక నికర ఆదాయాన్ని పొందవచ్చన్నారు.



క్షేత్ర ప్రదర్శనలో భాగంగా పరిశీలిస్తున్న జొన్నకంకులు

# శ్రీశైలం ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** దోర్నాల – శ్రీశైలం ఘాట్ రోడ్లో శుక్రవారం మధ్యాహ్నం భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈనెల 27 నుంచి శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు ప్రారంభమవుతున్నాయి. శ్రీశైలానికి ముందస్తుగానే కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో ఘాట్రోడ్లో వాహనాల రద్దీ పెరిగింది. ఓ ఇసుక లారీ రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో తుమ్మల బైలు నుంచి ఐదు కిలోమీటర్లు పైగానే ట్రాఫిక్ జామైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు ట్రాఫిక్కును క్రమబద్ధీకరించారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**– ఏపిఎస్‌పి 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్**




మాట్లాడుతున్న కమాండెంట్ దీపికా పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండ జాగ్రత్తగా ఉండేలా పోలీసు లు అవగాహన కల్పించా లని ఏపిఎస్‌పి 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ అన్నారు. శుక్రవారం సెకండ్ బెటాలి యన్‌లో ట్రాఫిక్,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్మెట్,ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ మరియు అన్ని ర్యాంకుల ఏపిఎస్‌పిల 250మందికి ట్రాఫిక్,సైబర్ నేరాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు పోషన్ భీ ..పడాయి భీ పై శిక్షణ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని క్రిష్ణగిరి మండలంలోని 46, 63 అంగన్‌వాడి టీచర్లకు పోషన్ బీ...పడాయి బీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ లూకు తెలిపారు. శుక్రవారం ఆమె శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈనెల 20వ తేది నుండి 22వ తేది వరకు ప్రాజెక్ట్‌లోని అంగన్‌వాడి టీచర్లందరికీ, సిడిపిఓ, సూపర్‌వైజర్లు, క్రిష్ణగిరి వాళ్ళకు క్రిష్ణగిరిలో, వెల్దుర్తి మండలం వారికి వెల్దుర్తి రైతు భరోసా కేంద్రంలో, రామళ్ళకోట సెక్టార్ వారికి 15వ వార్డు లోని హెల్త్ క్లినిక్ నందు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను ప్రతి నెల మొదటి బుధవారం, మూడవ బుధవారం పై వాటిలో ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించి గర్భవతులకు, బాలింతలకు, పిల్లల తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ శిక్షణ తరగతులను సిడిపిఓ క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సూపర్‌వైజర్లు సునీత, సుగుణమ్మ, బి.సరస్వతమ్మ, ఏ.శ్రీదేవి, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.



అంగన్‌వాడి టీచర్లకు శిక్షణ ఇస్తున్న సూపర్‌వైజర్లు

# శ్రీ మఠం హుండీ ఆదాయం

**– నగదు రూ.3కోట్ల 48లక్షలు 79వేల 628లు బంగారంమ 37గ్రాములు, వెండి కేజీ 250గ్రాములు**



**మంత్రాలయం రూరల్, మేజర్‌న :** మంత్రాలయం రాఘువేంద్ర స్వామి మఠం హుండీ ఆదా యాన్ని లెక్కించినట్లు శ్రీ మఠం మేనేజర్ వెంకటేష్ జోషి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులు కానుకల రూపంలో వేసిన నగదు రూ. 3కోట్ల 48లక్షల 69వేల 628లు, బంగారం 37గ్రాములు, వెండి కేజీ 280 గ్రాములు వచ్చిందన్నారు. హుండీ ఆదాయం లెక్కింపు పూర్తయిందన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా ఎస్పీ



**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రంజాన్ ఉపవాసాల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ముస్లిం పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మొదటగా మండ్లెం పీఠాధిపతి కరీముల్లాతో ప్రార్థనలు చేయించి అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మతసామరస్యాన్ని చాటుతుందన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెలరోజులు ఎంతో కఠిన ఉపవాస దీక్షలు చేసి భక్తిశ్రద్ధలతో ఉంటారన్నారు. ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లింలు వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డిఎస్పీ బాబూ ప్రసాద్,సిఐలు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 10 వరకు తుంగభద్ర దిగువ కాలువ నీరు



హొళగుంద వద్ద ప్రవహిస్తున్న దిగువ కాలువ

**హొళగుంద,మేజర్‌న్యూస్:** తుంగభద్ర జలాశయం నుండి దిగువ కాలువకు వచ్చే నెల ఏప్రిల్ 10వ తేది వరకు నీటిని సరఫరా చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు విధానసౌద సమావేశపు హాల్‌లో శుక్రవారం బళ్ళారి,విజయ నగర,ఛి కొప్పళ,రాయచూరు జిల్లాలకు చెందిన తుంగభద్ర జలాశయ నిటి సరఫరా సలహా సమితి సభ్యుల ద్వార సమితి అధ్యక్షుడు శివరాజ్ తంగడిగి ఆధ్వర్యంలో తిర్మానం చేశారు. ఒక వేళ భద్ర ద్వార జలాశయంకు నీరు వస్తే ఏప్రిల్ 15వ తేది వరకు పోడగిస్తామని రైతు సంఘం నాయకులకు అధికారులు తెలిపారు. గత ఏడాది మార్చి నెలాఖరి వరకు కాలువకు నీటి సరఫరా చేస్తున్నట్లు బోర్డు అధికారులు చెప్పారు. ఏప్రిల్ 10 వరకు నీటిని అందిస్తున్నట్లు తీర్మానం చేయడంతో రైతుల ఆశలు చిగరించాయి. సలహా సమితి సమావేశంలో నాలుగు జిల్లాల శాసనసభ్యులు,రైతు సంఘం నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

**దిగువ కాలువపై సందర్శించిన ఆఫేక్స్ కమిటి ఛైర్మన్ టిప్పుసుల్తాన్:** తుంగభద్ర దిగువ కాలువ ఆంధ్రా సరిహద్దు 250 కిలో మీటర్ హనవాళ్ సెక్షన్ నుండి హొళగుంద,హాలహర్వి మండలాల పరధిలో ప్రవహిస్తున్న గువ కాలువపై సందర్శించారు. రైతులకు సక్రమంగా సాగునీటిని అందించాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ సఫి, ఇంజినీయర్ ఈశ్వర్,నాలుగవ సబ్ డివిజన్ సెక్షన్ ఇంజినీయర్ నవజీవన్‌రెడ్డి, పాల్గొన్నారు.